పేదల బియ్యం బొక్కేసారు



- గోడౌన్లలో టన్నుల కొద్దీ బియ్యం మాయమైనా సర్దుబాట్లు
- లక్షలాది రూపాయల ఎక్సెస్ బియ్యం స్వాహా
- సివిల్ సప్లై అధికారిపై ఆరోపణల వెల్లువ

కడప(కలెక్టరేట్), జనవరి 23: సీఎం సొంత జిల్లాలో సివిల్ సప్లయ్ సంస్థ ప్రతిష్ఠ మసకబారుతోంది. పేదల బియ్యానికి భద్రత కల్పించాల్సిన అధికారులే అవినీతికి తెగబడుతున్న తీరు కంచే చేను మేసినట్లుగా ఉంది. డీలర్లు, ఎండీయూ వాహనదారులు కొందరు అడ్డదారుల్లో బియ్యం అమ్మకాలు సాగించడంలో ఆరితేరారు. వారికి తక్కువేమీ కాదంటూ పేదల బియ్యం రైలు వ్యాగన్ల నుంచి బఫర్ గోడౌన్లకు చేరేలోగా అదే సంస్థలో కొందరు ఉద్యోగులు కొన్నాళ్లుగా లారీలకు లారీల బియ్యం మాయం చేసి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పేదల బియ్యం భద్రతపై జవాబు దారీగా ఉండాల్సిన ఆ సంస్థ అధికారి కూడా వాటాల బాట పట్టడంతో ఆ సంస్థలో ఉద్యోగులే ఆయన తీరుపై విస్తుపోతున్నారు.

కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా నెలనెలా ఇచ్చే బియ్యం, రాగులు, గోధుమ పిండి, చక్కెర, కందిపప్పు సరఫరా చేస్తోంది. జిల్లాలో తెల్లకార్డుదారులందరికీ సకాలంలో వచ్చేలా ఇండెంట్ పెట్టకుండా.. చాలీ చాలకుండా సరుకులు తెచ్చి సర్దుకు పోవాలంటూ గోడౌన్ల ఇన్‌చార్జిలపై రుద్దుతున్నారని అంటున్నారు. దీంతో నిత్యం డీలర్లతో ఏదో ఒక చోట వాగ్వాదం జరుగుతోందని ఇన్‌చార్జిలు వాపోతున్నారు. ఈ అధికారి ఆ సంస్థలో కొన్నేళ్లుగా ఒకే ప్రాంతంలో పనిచేస్తూ అంచెలంచెలుగా పదోన్నతి పొందడంతో బియ్యం సర్దుబాట్లు, దిద్దుబాట్లలో ఆరితేరారని అర్జనే ధ్యేయంగా పని చేస్తున్నారని అంటారు. ఈ సంస్థలో జరుగుతున్న అవినీతి భాగోతంపై ఇటీవల సీఎం పర్యటన సందర్భంగా జరిగిన సమీక్షలో పలువురు ఫిర్యాదు చేశారని సమాచారం.

రూ.50 లక్షల బిల్లుల గుట్టురట్టు

ఇటీవల ముఖ్యమంత్రి పులివెందుల పర్యటన సందర్భంగా చక్రాయపేట మండలంలో జరిగిన సమీక్షలో సివిల్ సప్లయ్ సంస్థలో జరుగుతున్న అవినీతి భాగోతంపై సీఎంకు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. రైలు వ్యాగన్స్ ద్వారా బఫర్ గోడౌన్‌కు వచ్చిన బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌లకు సరఫరా చేసినట్లుగా రికార్డుల్లో చూపించి రూ.50 లక్షల బిల్లులు చేసుకున్నారని అధికారిపై ఫిర్యాదు చేశారని తెలిసింది. అంతేకాకుండా గతేడాది దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా ఆ సంస్థలో కొందరు ఉద్యోగులు లారీలకు లారీల బియ్యం నల్లబజారుకు తరలించి సొమ్ముచేసుకున్నారని సమాచారం. అయితే గుట్టుచప్పుడు కాకుండా బియ్యం మాఫియాతో చేతులు కలిపి తిరిగి బియ్యం కొనుగోలు చేసి జమచేయడం ద్వారా ఈ అధికారి గండం గట్టెక్కారని ఆ సంస్థ ఉద్యోగులు గుసగుసలు పోతున్నారు.

ఎక్సెస్ బియ్యానికి ఎసరు

ప్రొద్దుటూరు గోడౌన్‌లో గత ఏడాది మే నెలలో అవకతవకలపై గోడౌన్‌ను సీజ్ చేశారు. ఆ సయమంలో ఉండాల్సిన స్థాయి కంటే అదనంగా బియ్యం ఉన్నట్లు గుర్తించారు. జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు అప్పటి గోడౌన్ ఇన్‌చార్జిగా ఉన్న డిప్యూటీ తహశీల్దారును సస్పెండ్ చేశారు. అంతే కాకుండా తన బినామీగా చెబుతున్న ఓ అధికారికి పురమాయించి డిప్యూటీ తహశీల్దారుకు ఫోన్ చేయించి బియ్యం తక్కువ ఉన్నాయని చెప్పి వేధింపులకు పాల్పడినట్లు ఆరోణలున్నాయి. అంతటితో ఆగకుండా సీజింగ్ సమయంలో అదనంగా ఉన్న సుమారు రూ.40 లక్షల బియ్యాన్ని పోరుమామిళ్ల డీటీ, కడప హెడ్ ఆఫీసులో డీఈఓతో కలసి ట్రాక్ షీట్స్‌ల రూపంలో బ్లాక్‌మార్కెట్‌కు తరలించినట్లు ఈ అధికారిపై ఆరోపణలు ఉన్నాయి.



సివిల్ సప్లయ్ సంస్థ కార్యాలయం

ఆరేళ్లుగా డీటీలకు అందని బకాయిలు

ప్రభుత్వం నుంచి వచ్చే డీఏలు, టీఏలు, అనవరానికి సరెండర్ లీవుల సొమ్మును కూడా రానివ్వకుండా సదరు అధికారి దాదాపు ఆరేళ్లుగా అడ్డుకుంటున్నారని డీటీలు వాపోతున్నారు. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు బకాయిలు రాలేదంటున్నారు. అధికారిని అడిగితే చేస్తాం, చూస్తాం అంటూ తమను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నాడని ఉద్యోగులు వాపోతున్నారు. ఇటీవల ప్రశాంత్ అనే డిప్యూటీ తహశీల్దారు అనారోగ్య స్థితుల్లో ఆర్థిక ఇబ్బందులతో వారం కిందట మృతిచెందడం గమనార్హం. ఇకపోతే గోడౌన్ ఇన్‌చార్జిలను సైతం ఎంతోకొంత డబ్బు తనకు ముట్టచెప్పనిదే నియమించరని, కొన్ని పెద్ద గోడౌన్ల నుంచి నెలనెలా లకారాల్లో వసూళ్లు ఇస్తే కానీ సంతకాలు పడవని ఈ అధికారిపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై జిల్లా సివిల్ సప్లై సంస్థ మేనేజర్ అర్జునరావును ఫోనులో వివరణ కోరేందుకు ఆంధ్రజ్యోతి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

నిజాయితీగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- ఎలక్టోరల్ అధికారులతో కలెక్టర్

కడప(కలెక్టరేట్), జనవరి 23: రానున్న ఎన్నికల్లో ఎలక్టోరల్ అధికారులు జిల్లా యంత్రాంగానికి కళ్లు, చెవులు లాంటివారని, ఎన్నికల విధులు నిజాయితీగా నిర్వర్తించాలని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ గణేశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి రిటర్నింగ్ అధికారులు, ఈఆర్వోలు, నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిశీలన మొదలు పోలింగ్ ప్రక్రియ ముగిసి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు కీలక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, నోడల్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

రూ.256.27 కోట్లు మంజూరు



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ విజయరామరాజు

జిల్లాలోని 30,635 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,97,036 మంది మహిళలకు మంజూరైన వైఎస్సార్ ఆసరాకు సంబంధించిన రూ.256.27 కోట్ల మెగా చెక్కును మంగళారం కలెక్టర్ వి.విజయరామరాజు అతిథులతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా అందించే ఆర్థిక సాయం మహిళల జీవనోపాధికి బాటలు వేస్తుందన్నారు.

అంగన్వాడీల సమ్మె విరమణ

- 42 రోజుల తర్వాత.. తిరిగి విధుల్లోకి..

కడప, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పాటు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీలు 42 రోజుల పాటు చేపట్టిన సమ్మె సోమవారం రాత్రి విరమించారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సానుకూల స్పందన రావడంతో సమ్మె విరమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం నుంచి యథావిధిగా విధులకు హాజరయ్యారు. సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వం అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తొలివారంలో అంగన్వాడీ కార్యాలయాల తాళాలు పగలగొట్టి సచివాలయ సిబ్బందితో స్వాధీనం చేసుకుంది. అయినా అంగన్వాడీలు ఆందోళన కొనసాగించారు. పలుమార్లు చర్చలు జరిగినా జీతం పెంచమంటూ ప్రభుత్వం భీష్మించుకు కూర్చుంది. చివరికి ఎస్మా చట్టం ప్రయోగించింది. అయినా అంగన్వాడీలు ఆందోళనలు ఆపలేదు. ఈ నేపథ్యంలో జూలైలో వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వడం, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడం, రిటైర్‌మెంటు బెనిఫిట్స్ అంగన్వాడీ వర్కర్లకు రూ.1.20 లక్షలు, ఆయాలకు రూ.60వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. సమ్మె కాలంలో జీతాలు ఇవ్వడంతో పాటు తొలగించిన కార్యకర్తలను తిరిగి తీసుకుంటామని హామీలివ్వడంతో సమ్మె విరమించి విధుల్లో చేరారు.

జగన్‌రెడ్డికి సీఎంగా కొనసాగే అర్హతలేదు

- రానున్న ఎన్నికల్లో వైసీపీకి రాజకీయ సమాధి
- ఉద్యమ పోరులో మృతిచెందిన అంగన్వాడీలకు రూ.25 లక్షలివ్వాలి
- అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కడప (మారుతీనగర్), జనవరి 23: న్యాయమైన డిమాండ్ల సాధనకోసం శాంతియుతంగా 42 రోజులుగా అంగన్వాడీలు సాగించిన ఉద్యమాన్ని అణచివేసేలా కుట్రలు, కుతంత్రాలు సాగించిన వైఎస్ జగన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు పక్క రాష్ట్రాలకంటే అధికంగా జీతాల పెంపుతో పాటుగా ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. పాలనచేపట్టి ఐదు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీని అమలుచేయడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. మంగళవారం కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో గాలిచంద్ర, జి. వేణుగోపాల్, బాదుల్లా, సుబ్రమణ్యం, (సీపీఐ) రామ్మోహన్‌రెడ్డి, (సీపీఎం), సత్తార్ (కాంగ్రెస్), సగిలి గుర్రప్ప (బీఎస్పీ), అవ్వారు మల్లికార్జున (జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ), శ్రీనివాసులు (ఆమ్‌ఆద్మీపార్టీ), దేవర శ్రీకృష్ణ (లోక్‌సత్తా) మాట్లాడారు.

జీతాలు పెంచాలని, అర్హతల ప్రకారంగా పదోన్నతులు కల్పించాలని, గ్రాడ్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ సెంటర్స్‌ను మెయిన్‌సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ 42 రోజులుగా అంగన్వాడీలు శాంతియుతంగా దీక్షలు చేపట్టారన్నారు. అయితే అంగన్వాడీల సమ్మెను భగ్నం చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. ముఖ్యంగా సెంటర్లకు తాళాలు పగలకొట్టించడంతో పాటుగా సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీలపై ఉసిగొలిపడం, సీడీపీఓలు, సూపర్‌వైజర్ల ద్వారా బెదిరింపులకు దిగడం. చివరకు జగన్ సర్కార్ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చలో విజయవాడ కార్యక్రమంలో కొంతమంది మగ పోలీసులు అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించాలనుకునే జగన్‌రెడ్డి అరాచకపాలనకు అంతిమ ఘడియలు సమీపించాయన్నారు. అంగన్వాడీల ఉసురుతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌రెడ్డి సర్కార్‌కు రాజకీయ సమాధి తథ్యమని జోష్యం చెప్పారు. ఉద్యమ పోరులో మృతిచెందిన అంగన్వాడీ కార్యకర్తల కుటుంబాలకు ప్రభుత్వం త్వరితగతిన రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

మూడవ విడత శిక్షణలో పాల్గొన్న పోలీసు అధికారులు



ఎన్నికలకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప (క్రైం), జనవరి 23: రానున్న సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ పోలీసు ఆఫీసర్లకు మూడో విడత శిక్షణను మంగళవారం స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సెక్టారు పోలీసు అధికారి ఇంతకు మునుపు జరిగిన ఎన్నికల్లో ఏదైనా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎలక్షన్ సంబంధిత గొడవలు, కొట్లాటలు, ఎలక్షన్ మెటీరియల్ ధ్వంసం చేసిన ఘటనలు, ఎలక్షన్ అధికారులపై దాడులు, ఓటర్లను ఓటింగ్‌లో పాల్గొనకుండా చేసిన సంఘటనలు ఉంటే వాటిని గుర్తించాలని ఆదేశించారు. ముఖ్యమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లు, గ్రామాలను సెక్టారు మెజిస్ట్రేట్, సెక్టారు ఆఫీసర్స్ క్రమం తప్పకుండా సందర్శించి ఎన్నికలకు సంబంధించిన ముఖ్య విషయాలపై సమాచారం సేకరించి పై అధికారులకు తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపరచుకుని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్సులను పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని ఎస్పీ ఆదేశించారు. డీటీసీ ఇన్‌స్పెక్టరు వినయ్‌కుమార్‌రెడ్డి, కడప టూటౌన్ సీఐ తబ్రేజ్, డీటీ ఆర్‌టీ ఇన్‌స్పెక్టరు రాజా ప్రభాకర్, మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, పులివెందుల డీఎస్పీ వినోద్ కుమార్ పలు విషయాలపై అవగాహన కల్పించారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్‌వీ క్రిష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, నోడల్ పోలీసు అధికారులు, సీఐలు, నియోజకవర్గాల వారీగా సెక్టారు పోలీసు ఆఫీసర్లు, ఎస్‌బీ పోలీసు ఆఫీసర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

అక్కడంతే..!

- ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమాలు
- కోర్టు అటాచ్‌మెంట్ ఇచ్చిన ప్రాపర్టీ అక్రమంగా రిజిస్ట్రేషన్
- సస్పెన్షన్ వేటు పడినా మారని అధికారులు

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

- శివరాం, డీఐజీ, స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ, కడప

కోర్టు అటాచ్‌మెంట్ ఉన్న ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ అయిందని బాధితులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. బాధితులు వారి వద్ద ఉన్న ఆధారపత్రాలతో నాకు గానీ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌కు గాని ఫిర్యాదు చేస్తే తప్పకుండా కార్యాలయంలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

ప్రొద్దుటూరు, జనవరి 23: ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారింది. సరైన ఆధార ధ్రువపత్రాలు లేకున్నా ఆస్తులను రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కోర్టు అటాచ్‌మెంటులో ఉన్న ఆస్తులను సైతం రిజిస్ట్రేషన్లు చేసి తమ అవినీతి దందాను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా లో ఫీజు పై ఫీజుల పేరుతో భారీగా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లకు కమీషన్లు గుంజుతున్నారు. ఇక్కడ డాక్యుమెంటు రైటర్ల హవా పెద్దఎత్తున సాగుతోంది. సాయంత్రం అయితే చాలు.. ఎవ్వరి డాక్యుమెంట్లు ఎన్నో వాటికి సంబంధించి కమీషన్లు నేరుగా ముట్టచెబుతున్నారు. ఇందులో కొందరు కార్యా లయ సిబ్బందితో పాటు అధికారులు నేరుగా ఈ లంచాల పర్వం కొనసాగిస్తున్నారని, సమస్య ఉన్న వాటికి లక్షల్లో లంచాలు తీసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు న్నాయి.

అవినీతి ఆలవాలం ఆ కార్యాలయం

ఇటీవల తాళ్లమాపురం గ్రామ పొలంలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినందుకు ఈ కార్యాలయంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ రామలక్షుమ్మ సస్పెన్షన్‌కు గురయ్యారు. అయినా ఇక్కడ అధికారుల తీరుమారలేదు. చివరికి మ్యారేజీ రిజిస్ట్రేషన్‌కు కూడా రూ.200 చలానాకు రెండువేలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈసీలకు, నకళ్లకు, ఆర్‌హెచ్‌లకు పెద్ద ఎత్తున కమీషన్లు గుంజు తున్నారు. ప్రభుత్వం పారదర్శక విధానాలు ఎన్ని తెచ్చినా వీరి అవినీతి మాత్రం మారలేదని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయంలో సిబ్బంది కంటే ఎక్కువగా డాక్యుమెంట్ రైటర్లు ఉండి కంప్యూటర్ లాగిన్లలో పనులు చేస్తున్నారు. అంటే డాక్యుమెంట్ రైటర్లతో అధికారులు, సిబ్బందికి ఎంతగా కలిసి పనిచేస్తున్నారో తేటతెల్లమౌతోందని అంటున్నారు. సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే అవినీతిపై ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వదరరాజులరెడ్డిలు కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళనలు చేసినా వారి తీరులో ఏమాత్రం మార్పులేదు.

కోర్టు అటాచ్‌మెంట్ ఇచ్చినా..

ప్రొద్దుటూరు శ్రీరామనగర్‌లోని జానపాటి లక్ష్మీదేవికి చెందిన డోర్‌నెంబర్ 5/1557 గల ఇంటిని తాడిపత్రి కోర్టు అటాచ్‌చేసింది. ఈ మేరకు ఆ ప్రాపర్టి అటాచ్‌మెంట్ పత్రాలు గత ఏడాది మేన 6న ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బాధితులు అందజేశారు. అయినా ఆ ప్రాపర్టీని గత ఏడాది నవంబరు 28న ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేశారు. దీన్నిబట్టి కోర్టు అటాచ్‌మెంటులను కూడా లెక్క చేయకుండా వారు అవినీతికి పాల్పడుతున్నారనేది స్పష్టమవుతోంది.



రూ.3.50 కోట్ల పాత స్టాంపులు కాల్చివేత



పాత స్టాంపులను కాల్చేందుకు గోతిలో వేస్తున్న జిల్లా అధికారులు

కడప(కలెక్టరేట్), జనవరి 23: జిల్లా ఖజానా శాఖలో 2009వ సంవత్సరం నుంచి వినియోగానికి ఉపయోగపడకుండా ఉన్న రూ.3.50 కోట్ల విలువగల స్టాంపులను జిల్లా ట్రెజరీ అధికారులతో కూడిన కమిటీ సమక్షంలో మంగళవారం కాల్చివేశారు. ఈ సందర్భంగా జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2009 నుంచి 10, 20 పైసల స్టాంపుల నుంచి రూ.5, 10, 20 ఇన్సూరెన్స్ స్టాంపులు, రూ.50ల జ్యుడీషియల్ స్టాంపుల విక్రయాలను ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘ కాలంగా చెల్లుబాటులో లేని స్టాంపులకు కాల్చివేయాలని జీవో నెంబరు 135 జారీ చేసిందన్నారు. చైర్మన్ జాయింట్ కలెక్టర్ గణేశ్‌కుమార్ ఆదేశాల మేరకు కమిటీలోని ఫైర్‌శాఖ, పంచాయతీ, డీఆర్వో, జిల్లా రిజిస్ట్రార్, ఏఎస్పీలతో కూడిన కమిటీ సభ్యుల సమక్షంలో స్టాంపులను పాత కలెక్టరేట్‌లో పెద్ద గొయ్యి తీసి పెట్రోల్ పోసి కాల్చివేశామన్నారు. ఖజానా శాఖలో స్ట్రాంగ్ రూములను శుభ్రం చేసి మిగతా రికార్డుల భద్రతకు వినియోగించు కునేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఓ హరిణి, ఖజానా శాఖ రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షుడు రవికుమార్, ఎస్‌టీఓలు ప్రభుదాస్, ఖాదర్‌తో పాటు ట్రెజరీ శాఖకు చెందిన ఎస్టీవోలు పాల్గొన్నారు.



పాత స్టాంపులు

ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన

- కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 23: ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన ఉండాలని కమిషనర్ ప్రవీణ్‌చంద్ సూచించారు. మంగళవారం ఆయన కడప నగరం మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే విద్యార్థుల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు అవసరమో ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదవి ఉన్నత స్థాయికి ఎదగలన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంటు కలెక్టరు భరద్వాజ్, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగమణితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్

సమస్యలకు నిలయంగా.. అసాంఘికాలకు అడ్డాగా...

- జమ్మలమడుగు రైల్వేస్టేషన్ దుస్థితి
- మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక అవస్థలు
- రైల్వేస్టేషన్ దారిలో వెలగని విద్యుత్తు దీపాలు
- తాగుబోతులు, జూదరులకు అడ్డాగా..
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

జమ్మలమడుగు, జనవరి 23: జమ్మలమడుగు రైల్వేస్టేషన్ సమస్యలకు నిలయంగా.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రైల్వేస్టేషన్‌లో మరుగుదొడ్లు, బాత్ రూములు, తాగడానికి మంచి నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టాయిలెట్లలో నీటి వసతి లేక తలుపులు వేసి ఉంచడంతో అలంకారప్రాయంగా మారాయి. అధికారులను అడిగితే ఎదురు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక మంచినీటి కొళాయిలు పాడై పోయినా పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలు తాగుబోతులు, జూదరులకు అడ్డాగా మారిపోయిందని.. ప్రయాణికుల భద్రతకు దిక్కు లేకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జమ్మలమడుగు పట్టణం నుంచి నగర పంచాయతీ కార్యాలయం మీదుగా... నాగులకట్ట వీధిలోని చౌడేశ్వరీదేవాలయం వద్ద నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొంది. దీంతో రాత్రివేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై అనేకసార్లు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ప్రశ్నించినా... ప్రజాసంఘాల నాయకులు అనేకసార్లు విద్యుత్తు బల్బులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికి ఏ ఒక్క అధికారి స్పందించడం లేదని వాపోతున్నారు.

ప్రొద్దుటూరు రోడ్డు నుంచి బైపాస్ మీదుగా తాడిపత్రి వైపు వెళ్లే వాహనాలు.. పట్టణంలో నుంచి వెళ్లే వాహనాలు రైల్వేస్టేషన్ మీదుగా తిరుగుతుంటాయి. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో, క్వార్టర్స్ ప్రాంగణంలో, స్టేషన్ ఎదురుగా తదితర చోట్ల మద్యం ప్రియులు, జూదరులకు నిలయంగా మారింది. నగర పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి వెళ్లే దారిలో బైపాస్‌కు సమీపాన, క్వార్టర్స్ ప్రాంతంలో జూదరులు జూదం ఆడుతుంటారు. ఇక కొందరు తాగుబోతులు ఎప్పుడు పడితే అప్పుడు మద్యం తాగుతూ వీరంగం సృష్టిస్తుంటారు. దీంతో రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు రాత్రివేళల్లో తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు.

ఇప్పటికైనా రైల్వేస్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ స్పందించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యలకు సంబంధించి స్టేషన్ మాస్టర్ గవాస్కర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా నీళ్లు లేవు.. అధికారులకు చెప్పినా స్పందించడంలేదు. మేము ఏమి చేయాలనే సమాధానం ఇచ్చారు.


జమ్మలమడుగు రైల్వేస్టేషన్



నిరుపయోగంగా మారిన టాయిలెట్లు


రైల్వేస్టేషన్ రోడ్డులో అలంకారప్రాయంగా విద్యుత్తు స్తంభాలు

అప్పులబాధ తాళలేక యువరైతు ఆత్మహత్య


సుధాకర్ మృతదేహం వద్ద విలపిస్తున్న భార్య, బంధువులు

దువ్వూరు, (మైదుకూరు), జనవరి 23: కుటుంబ జీవనం కోసం కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్న ఓ యువ రైతు.. ఆశించిన రీతిలో పంట దిగుబడులు రాక అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం దువ్వూరు మండలం కానగూడూరులో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు... కానగూడూరుకు చెందిన తోట సుధాకర్ (35) భార్య ఇద్దరు పిల్లలతో గ్రామంలో నివశించేవారు. వ్యవసాయంపై ఆసక్తితో గత కొనేళ్లుగా 2.5 ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని జీవనం గడిపేవారు. అయితే గత మూడేళ్లుగా వ్యవసాయంలో అనుకున్న రీతిలో దిగుబడులు రాలేదు. వ్యవసాయాన్ని నమ్ముకున్న వారు చేడిపోరులే అనే నమ్మకంతో పూల సాగు చేశాడు. ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలకు పూలతోట దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో అప్పులు ఇచ్చిన వారి నుంచి వత్తిడి పెరగడంతో చేసేదీ లేక ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దాదాపు రూ.10 లక్షలు అప్పులున్నాయని.. ఈ బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సుధాకర్ తండ్రి సుబ్బరాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

గాలివీడు, జనవరి 23: మండలంలోని పేరంపల్లె పంచాయతీ పెడకంటి కొత్త పల్లెకు చెందిన గీతారాణి (35) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్లు సీఐ జీవన్ గంగాధర్‌బాబు తెలిపారు. సీఐ వివరాల మేర కు... గీతారాణికి పది సంవత్సరాల క్రితం వివాహం కాగా.. భర్తతో విడిపోయింది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. గీతారాణి గాలివీడులో నివాసం వుంటోంది. కొడుకు పండుగల సమయంలో కూడా తన వద్దకు రాకపోవడంతో మనస్తాపం చెందిన గీతారాణి తన సొంత ఊరు అయిన పెడకంటి కొత్తపల్లికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లెకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- 86 గ్రాముల బంగారం, రూ.1.5 లక్షలు స్వాధీనం


అరెస్టు చేసిన నిందితులతో పోలీసులు

గాలివీడు, జనవరి 23: దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగాధర్‌బాబు పేర్కొన్నారు. సీఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే.. తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన విక్రమ్ పలని, కుమార్ ఆదిత్య అనే ఇరువురు తరచూ దొంగతనాలకు పాల్పడేవారు. గృహాల్లో ఎవ్వరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి ఇంటిలోని నగదు, బంగారాన్ని దొంగతనం చేసేవారు. డీఎస్పీ ఆదేశాల మేరకు వీరిపై ప్రత్యేక నిఘా ఉంచిన ఎస్ఐ వెంకటశికుమార్, సిబ్బంది అల్తాఫ్, ఈశ్వర్‌నాయక్, షఫీలతో కలిసి దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 86 గ్రాముల బంగారం, రూ.1,50,000ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని లక్కిరెడ్డిపల్లె కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ తెలిపారు. వీరిద్దరిపై సంబేపల్లె పోలీస్‌స్టేషన్‌లో కూడా గతంలో కేసు నమోదై ఉందన్నారు.

తుపాకీతో బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

సింహాద్రిపురం, జనవరి 23: తుపాకీతో బెదిరించి చంపుతామన్న ముగ్గురు వ్యక్తులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్కే రోషన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. బిదినంచెర్ల గ్రామానికి చెందిన చెన్నకేశవరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మునిరెడ్డి అనే వ్యక్తులు పీబీసీ కాలువపై ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

ఈ నేపథ్యంలో బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన అన్నవరం కృష్ణార్జునరెడ్డి తోటవద్ద రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్స్‌కవేటర్‌తో గట్టులో కట్టవ పీకేందుకు ప్రయత్నం చేయగా వారి మధ్య వివాదం చెలరేగింది. దీంతో చెన్నకేశవరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మునిరెడ్డిలు తుపాకీతో చంపుతామని బెదిరించినట్లు అన్నవరం కృష్ణార్జునరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : జేసీ


జిల్లా ఆసుపత్రి సమీక్షా సమావేశంలో పాల్గొన్న జేసీ గణేష్

పొద్దుటూరు, జనవరి 23: పేదలు ఎక్కువగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు ఆసుపత్రిలో ఎంత మంది రోగులకు వైద్య సేవలు (ఓపీ కుటుంబ నియంత్రణ, ప్రసవాలు, ఆపరేషన్లు), వైద్య పరీక్షలు (రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు, ఎంఆర్ఐలు) నిర్వహించింది తెలియజేశారు. ముఖ్యంగా ఆసుపత్రులకు విరాళాలు ఇచ్చిన వారి వివరాలు, అందించిన పరికరాల గురించి వివరించారు. ఆసుపత్రిలో పనిచేసే శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై చర్చించారు. వారిని సూపర్‌వైజ్ చేయడానికి ప్రత్యేకంగా సూపర్‌వైజర్ లేడని తెలిపారు. కానీ ఖాళీగా వుండే వారికి సూపర్‌వైజింగ్ పనులు అప్పగించమని జేసీ తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులతో సహా ఇతర సిబ్బంది ఎంతమంది ఖాళీలు ఉన్నయో తెలిపారు. ఆసుపత్రిలో వివిధ పనుల కోసం అయిన జమాఖర్చుల గురించి జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. గతంలో కంటే ఇప్పటికి సేవలు అందించటంలో కొంత మెరుగుపడిందని తెలిపారు. సమీక్షా సమావేశంలో డీసీహెచ్ఎస్ హిమదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, ఇన్‌చార్జ్ ఆర్ఎంవో డాక్టర్ పి.రూపానంద్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మహేష్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శరత్‌చంద్రారెడ్డి, నర్సింగ్ సూపరింటిండెంట్ రాణమ్మ, ఆసుపత్రి కమిటీ సభ్యులు నరాల మల్లికార్జునరెడ్డి ధనలక్ష్మి, వల్లంకొండు శివసత్యనారాయణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండి లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

కారు ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం



కడప (క్రైం), జనవరి 23: కడప నగరం బైపాస్ రోడ్డులోని చలమారెడ్డిపల్లె క్రాస్ సమీపంలో మంగళవారం కారు ఢీకొనడంతో స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పరిధిలోని బుడుగుంటపల్లెకు చెందిన తురక ఓబులేసు (47) సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో కడపకు వచ్చాడు. రింగు రోడ్డులో వెళుతుండగా చలమారెడ్డిపల్లె క్రాస్ వద్దకు రాగానే ఓ కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓబులేసు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

దత్తాపురంలో వివాహిత ఆత్మహత్య

కొండాపురం, జనవరి 23: మండలంలోని దత్తాపురం ఎస్సీ కాలనీకి చెందిన సుబ్బలక్షుమ్మ(37) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. సుబ్బలక్షుమ్మకు రంగనాథ అనే వ్యక్తితో పెళ్లయి 16 ఏళ్లయింది. పిల్లలు లేకపోవడం భర్త తాగుడుకు బానిసకావడంతో ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈమెకు తల్లిదండ్రులు లేరని, మృతురాలి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పురిటిబిడ్డ మృతి.. ఎంఎస్‌కు ఫిర్యాదు

మదనపల్లె టౌన్, జనవరి 22: మదన పల్లె ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం ఉదయం పుట్టినబిడ్డ మృతి చెందడంతో బాధితులు ఆస్పత్రి మెడికల్ సూపరిం టెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. బి.కొత్తకో ట మండలం బీరంగి పంచాయతీ జర పల్లెకు చెందిన నరేష్, అలివేలు దంప తులు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. తొలిసారి గర్భిణి అయిన అలి వేలు(24) కాన్పుకోసం పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి వెళ్లింది. అక్కడ కాన్పు కష్టమవుతుం దని, ఓ నెగటివ్ రక్తం అవసరం అవుతందని చెప్పడంతో 108 వాహనంలో అలివేలును మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇక్కడ అమెను పరీక్షించిన వైద్యులు సెలైన్ ఎక్కించి నొప్పులు ఎక్కువైతే చెప్పమని పక్కనే ఉన్న గదిలో పడుకున్నారు. కాగా వేకువ జామున అలివేలుకు నొప్పులు ఎక్కువ కావడంతో డాక్టర్‌ను పిలవాలని నర్సులకు చెప్పారు. అక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులే కాన్పు చేశారు. కాని పురిటిలోనే మగబిడ్డ మృతి చెందడంతో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని నరేష్, కుటుంబీకులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు.

విషయం తెలుసుకున్న టు టౌన్ పోలీసులు, మెడికల్ సూపరింటెండెంట్ పద్మాంజలి బాధితులను పిలిచి విచారించారు. బిడ్డ బరువు తక్కువ ఉండటం వల్లనే మృతిచెందాడని చెప్పారు. దీనిపై పోలీసు లకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు నరేష్ పట్టుబట్టారు. చివరికి డాక్టర్ ప్రసాదరాజు, ఇతర వైద్యులు నరేష్‌కు నచ్చజెప్పి సమస్యను సర్దుమణిగించారు.

టీడీపీ నేతల రిమాండ్‌ను తిరస్కరించిన మెజిస్ట్రేట్

నోటీసులిచ్చి స్టేషన్ నుంచి వదిలేసిన పోలీసులు

ప్రొద్దుటూరు, జనవరి 23: టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి ఆయన కుమారుడు అరుణ్‌తేజతో పాటు మరో ముగ్గురిపై నమోదైన కిడ్నాప్ కేసు రిమాండ్‌ను మెజిస్ట్రేట్ తిరస్కరించారు. కేవలం వారికి నోటీసు ఇచ్చి పంపాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని కొంపల పుల్లన్న వీధికి చెందిన మహబూబ్‌బాషా డబ్బులు బాకీ ఉండటం తో ఆమొత్తాన్ని చెల్లించాలని ఆవుల దస్తగిరి అడుగగా వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసు స్టేషనుకు వెళదాం పదా అని మహబూబ్ బాషా ద్విచక్ర వాహనంలో త్రీటౌన్‌పోలీసు స్టేషనుకు వచ్చారు. దస్తగిరి కూడా స్టేషనుకు వెళ్లాడు. అంత లోనే తన సోదరుడు ఆవుల దస్తగిరి ఆయన కుమారుడు మరికొందరు కిడ్నాప్ చేశారంటూ మహబూబ్ బాషా సోదరుడు జమాల్ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆవుల దస్తగిరితో పాటు నలుగురిపై కేసు నమోదు చేశారు. వీరందరినీ పోలీసులు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడంతో కేసు వివరాలు పరిశీలించిన జడ్జి రిమాండుకు పంపకుండా వారికి 41 నోటీసులు ఇచ్చి పంపాలని ఆదేశించారు. దీంతో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు నోటీసులు ఇచ్చి స్టేషను నుంచి విడుదల చేశారు.

50 మద్యం బాటిళ్లు పట్టివేత

వేంపల్లె, జనవరి 23: వేంపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 50మద్యం బాటిళ్లు పట్టుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు సీఐ చాంద్‌బాష తెలిపారు. మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తూ మద్యంతో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐలు తిరుపాల్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

సంబేపల్లె, జనవరి 23: సంబేపల్లె కస్బా పాండు రాజులబండ వీధిలో మంగళవారం అక్రమంగా బ్లాకులో అమ్ముతున్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. 180 మిల్లీలీటర్ల లిక్కర్ బాటిళ్లు అమ్ము తుండగా వారిని అదుపులోకి తీసుకొని 20 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చ నున్నట్లు తెలిపారు. బ్లాక్‌లో మద్యం అమ్మినా, కొన్నా నేరమేనని.. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదు

- బీటెక్ రవి సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

వేంపల్లె, జనవరి 23: రాబోవు ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదని టీడీపీకి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలంతా సి ద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తెలిపారు. మండలంలోని కత్తలూరు గ్రామంలో వైసీపీకి చెందిన పలు కుటుంబాలు టీడీపీలో మంగళవారం చేరాయి. బీటెక్ రవి టీడీపీ కండువా వేసిపార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఉపసర్పంచు వీరభైరవరెడ్డి, నాగసుబ్బయ్య, శంకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితర కుటుంబాలకు చెందిన వారు చేరారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఒక్క చాన్స్ ఇవ్వండి: బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 23: పులివెందులలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని ఒక్క చాన్స్ ఇవ్వండి అంటూ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రజలను కోరారు. మంగళవా రం పట్టణంలోని పలు ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి, టీడీపీ నాయకులు, మండల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.


టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

వైవీయూలో ప్రారంభమైన పీజీ సెమిస్టరు పరీక్షలు


పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23: వైవీయూ పీజీ విద్యార్థులకు మూడో సెమిస్టరు పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ ఎంటీఏ, ఎంపీఈడీ, ఎంసీఏ, పీఎఫ్ఏ విద్యార్థులు యూనివర్శిటీ ప్రాంగణం ఆర్ట్ బ్లాక్, సైన్స్ బ్లాక్, గురుకుల బ్లాక్‌లలో పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలను ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్లు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యాలయ పరీక్ష నియంత్రణ అధికారి ప్రొఫెసరు ఎస్.ఈశ్వర్‌రెడ్డి పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలిరోజు నామ్‌కోర్ పరీక్షలకు 700 మంది విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం నుంచి 900 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపల్ స్పష్టం చేశారు.

పూర్తయిన ఏహెచ్ఏ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

- నేటి నుంచి నియామక పత్రాలు అందజేత

కడప(రూరల్) జనవరి 23 : ఉమ్మడి కడప జిల్లాలో అనిమల్ హస్బండరీ అసిస్టెంట్(ఏహెచ్ఏ) పోస్టుల భర్తీకి సంబంధించి కడప జిల్లా పశుసంవర్థకశాఖ కార్యాలయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు రెండు రోజుల పాటు చేపట్టిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. సోమవారం మొదటి రోజు 59 మంది సర్టిఫికెట్లను పరిశీలించగా.. మంగళవారం 126 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తైన అభ్యర్థులకు నేటి నుంచి రెండు రోజుల పాటు 24, 25వ తేదీలలో నిమామక పత్రాలను అందజేయనున్నారు. తదుపరి ఫిబ్రవరి 1వ తేదీ తరువాత కొత్తగా నియామకం అయిన ఏహెచ్ఏలకు పోస్టింగ్ ఇవ్వనున్నామమని పశుసంవర్థకశాఖ జిల్లా అధికారి శారదమ్మ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.1,00,116 విరాళం

సీకేదిన్నె, జనవరి 23: మండలంలోని బయనపల్లె అభయ ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి మాదా వెంకటక్రిష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళంగా అందించారు. బయనపల్లెలోని అభయ ఆంజనేయస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ కమిటీ సభ్యులు మాదా వారది కుటుంబ సభ్యులను కలువగా వారు సానుకూలంగా స్పందించి పై మొత్తాన్ని ఆలయానికి చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, క్రిష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


బావిలో పడిన ఆటో

వల్లూరు, జనవరి 23: కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని తోళ్లగంగనపల్లె వద్ద మంగళవారం బర్రెను తప్పించబోయి ఆటో బావిలో పడింది. ఈ సంఘటనలో ప్రయాణికులతో పాటు డ్రైవరు సురక్షితంగా బయటపడ్డాడు. స్థానికుల కథనం మేరకు వల్లూరు నుంచి కడప వెళుతున్న ఆటో తోళ్లగంగనపల్లె సమీపంలోకి రాగానే ఎనుము అడ్డం రావడంతో ఈ ప్రమాదం సంభవించిందని అన్నారు. బావిలో పడినా ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రొద్దుటూరు కోర్టుకు సినీ నిర్మాత బండ్లగణేష్

ప్రొద్దుటూరు, జనవరి 23: చెక్‌బౌన్స్ కేసులో సినీ నిర్మాత బండ్ల గణేష్ మంగళవారం ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. గతంలో ప్రొద్దుటూరుకు చెందిన పలువురు వ్యాపారుల వద్ద ఆయన ఫైనాన్స్ తీసుకున్నారు. బాకీలోకి వ్యాపారులకు ఇచ్చిన చెక్కులు గణేష్ ఇచ్చారు. అయితే ఆచెక్కులు బౌన్స్ అయ్యాయి. దీంతో వ్యాపారులు కోర్టును ఆశ్రయించారు. గతంలో కూడా బండ్ల గణేష్ పలుమార్లు చెక్‌బౌన్స్ కేసులో ప్రొద్దుటూరు కోర్టుకు హజరయ్యారు.

వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడండి

కురబలకోట, జనవరి 23: తంబళ్లపల్లె నియోజవర్గం లో వైసీపీ ప్రభుత్వ అరాచకపాలనకు రోజులు దగ్గర పడ్డాయని, మరో రెండు నెలల్లో టీడీపీ,జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండ లంలోని అంగళ్లలో జరిగిన జయహో బీసీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నియోజకవర్గంలో దౌర్జన్యాలు, గుండాయిజం పెరిగిపో వడంతో పేదలు, సామాన్యులు స్వేచ్ఛగా బతకలేక పోతున్నారన్నారు. బీసీ సాధికార యాత్ర పేరుతో వైసీపీ నాయకులు బస్సుయాత్ర చేపట్టి బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ప్రశాంత వాతావరణానికి మారుపేరైన తంబళ్లపల్లెను అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవుడు, పేదల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని సీఎం చేయడమే ధ్యేయమన్నారు. పరిశీలకుడు గురవారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



కడప: అల్‌షిఫాలో అన్నం వడ్డిస్తున్న మాధవీరెడ్డి, గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్.. కేక్ కట్‌చేస్తున్న అమీర్‌బాబు, దుర్గాప్రసాద్, లక్ష్మీరెడ్డి... వల్లూరు: కేక్ కట్ చేస్తున్న పుత్తా లక్ష్మీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 23 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కడప నగరంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల అన్నదానం, దుప్పట్ల పంపిణీ, కేక్ కటింగ్ నిర్వహించారు.

ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో...

కడప నగరం పాతరిమ్స్ ఆల్‌షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలో ఎన్ఆర్ఐ టీడీపీ కు వైట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాసాపేట శివ, కొమ్మలపాటి సుబ్బరాయుడు, విశ్వనాథ్, వెంకటేశ్, తిరుమలేశ్, చక్రి పాల్గొన్నారు.

ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో...

కడప నగరం ఆదరణ నిరాశ్రయుల వసతిగృహంలో టీడీపీ సీనియర్ నాయకులు అమీర్‌బాబు, అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గా ప్రసాద్, మన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అలాగే మదరసాలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నాయకులు కొండాసుబ్బయ్య, జిం కా శ్రీనివాసులు, మురళీమోహన్‌రెడ్డి, నా సర్ ఆలీ, ఓబుల్‌రెడ్డి, స్వర్ణలత, చిప్పగిరి మీనాక్షి, శ్రీదేవి, అమరావతి పాల్గొన్నారు.

పుత్తా లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో...

కడప నగరం పాత బస్టాండు సమీపంలో గల తన కార్యాలయంలో మంగళవారం పుత్తా లక్ష్మీరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నా రు. మండల కన్వీనర్లు క్రిష్టారెడ్డి, గంగిరెడ్డి, ఆర్ఎస్ బ్రదర్స్ వీరకుమార్‌రెడ్డి, కొప్పర్తి జనార్ధన్‌రెడ్డి, నజీర్, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు పుత్తా యల్లారెడ్డి, పవన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చె న్నూరు సుదర్శనరెడ్డి, రామగంగిరెడ్డి, గుణరెడ్డి, తాడిగొట్ల ఓబుల్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బనరసయ్య, రవిరెడ్డి పాల్గొన్నారు.

రిమ్స్‌లో...కడప నగరం రిమ్స్‌లో లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి, జమీల్, సుబ్బారెడ్డి, అఖిల్, ఫైజల్ పాల్గొన్నారు. అలాగే ఇందిరా నగర్‌లోని నిరాశ్రయుల అతిథిగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కా ర్యదర్శి ఎస్.గోవర్ధనరెడ్డి, కడప నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పాల్గొన్నారు

వల్లూరులో... టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను వల్లూరు మండలంలోని టీడీపీ కార్యాలయంలో యువ నాయకుడు పుత్తా లక్ష్మీ రెడ్డి, పుత్తా సాయినరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనారోగ్యం లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

టీడీపీ నాయకులు గడికోట సుధాకర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, బాలచంద్రారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు యల్లారెడ్డి, చిట్టిబాబు, సద్దాం, పుల్లగూర శ్రీనివాసులు, నాగేశ్వర్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

టీడీపీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ ఆధ్వ ర్యంలో నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. టీడీపీదే ప్రభంజనమన్నారు. గ్రం థాలయ సంస్థ మాజీ చైర్మన్ బాలస్వామిరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి భద్ర, బీసీ సంఘం జిల్లా నాయకులు పీవీ రమణ, గో టూరు నాగభూషణం, మడక శ్రీను, మైనార్టీ నాయకులు మహమ్మద్, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.



వేంపల్లెలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

లీగల్ సెల్ ఆధ్వర్యంలో...

కడప(రూరల్), జనవరి 23 : టీడీపీ లీగల్‌సెల్ కార్యాలయంలో కేక్‌ను కట్‌చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి రైల్వేస్టేషన్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. న్యాయవాదులు రమేష్, బాషా, జి.ఓబులేసు పాల్గొన్నారు.

పులివెందులలో...



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి యువనేత నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

● స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయిగ్రేస్



మాట్లాడుతున్న వైవీయూ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సునీత

కడప (నాగరాజుపేట), జనవరి 23: విద్యార్థులు చదువుతో పాటు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయిగ్రేస్ అన్నారు. కమిషనర్ యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు కడప నగరంలోని ప్రభుత్వ ఐటీఐలో వ్యక్తిత్వ వికాసం అండ్ కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత స్థానంలో ఉంటారన్నారు. ప్రధా నంగా యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, ప్రస్తుత టెక్నాలజీని మంచి కోసం వినియోగించుకుంటే సగం విజయం దక్కినట్లేనన్నారు. వైవీయూ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ పదో తరగతి తరువాత త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో తమకు తగిన జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. దాదాపు 210 మంది విద్యార్థులతో పాటు ఐటీఐ అసిస్టెంట్ డైరెక్టరు రత్నరాజు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల్లో అగ్రగణ్యుడు నేతాజీ



వేంపల్లెలో నేతాజీకి నివాళులు అర్పిస్తున్న తులసిరెడ్డి తదితరులు

వేంపల్లె, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో అగ్రగణ్యుడు, దేశభక్తి పరాయణుడు అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లెలో నేతాజీ 127వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్ర బోస్ 1938, 1939 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారన్నారు. దేశ స్వాతంత్యం కోసం విదేశాలలో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసిన పోరాట యోధుడు అని, ఆనాడు దేశ స్వరాజ్యం కోస పోరాడారని, నేడు మన సురాజ్యం కోస పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆంగ్లేయుల నియంతృత్వ, దుష్టపాలనను మించి నేడు దేశంలో మోదీ దుష్ట పాలన, రాష్ట్రంలో జగన్ దుష్టపాలన సాగుతున్నాయన్నారు. అంగన్వాడీ మహిళలపై జగన్ ప్రభుత్వ దాడులు ఇందుకు నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీని అస్సాంలో ఆలయంలో ప్రవేశించకుండా అడ్డుకోవడం, భారత జోడో న్యాయ యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. అందుకే సురాజ్య స్థాపన కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాన్ని దించి అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, సుబ్బరాయుడు, వినయ్, వెంకటేశ్, మహబూబ్ బాషరాజా, శివ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

త్యాగశీలి నేతాజీ సుభాష్ చంద్రబోస్

కడప(కలెక్టరేట్), జనవరి 23: దేశ స్వాతంత్ర్యం కోసం రాజీలేని పోరాటాలు చేసిన త్యాగశీలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి అన్నారు. పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుప్రీతం రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య కోస అలుపెరగని కృషి చేసిన ఘనుడు నేతాజీ అన్నారు. కార్మిక విభాగం రాష్ట్ర చైర్మన్ పుల్లయ్య, శ్యామలా దేవి, జిల్లా సెక్రటరీ నాగరాణి, కుళ్లాయప్ప, మధు రెడ్డి, అబ్దుల్, శివ, ప్రసన్న, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ఐటీలో ఘన నివాళి

వేంపల్లె, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ట్రిపుల్ఐటీలో అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ట్రిపుల్ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త ఆధ్వర్యంలో అధ్యాపకులు తిరుపతిరెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

నేతాజీ ఆలోచనా విధానంతో ముందుకెళ్లాలి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 23 : నేతాజీ ఆలోచన విధానాలతో యువత ముందుకు వెళ్లాలని ఎఐఎస్‌బీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జయవర్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం కడప నగరం ఆర్‌కే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి వేడకలు జరిగాయి. సుభాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నేటి యువత సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎఐఎస్‌బీ నాయకులు వరలక్ష్మి, వినోద్, సోమశేఖర్, అంజలి, లక్ష్మి శిరీష పాల్గొన్నారు.



కడప: నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విష్ణుప్రీతం రెడ్డి

ఇంధన పొదుపును బాధ్యతగా నిర్వహించాలి

కడప (మారుతీనగర్), జనవరి 23: ఇందన పొదుపును బాధ్యతగా నిర్వహించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ కడప సర్కిల్ ఎస్ఈ (ఆపరేషన్) ఎస్.రమణ సూచించారు. మంగళవారం స్థానిక శ్రీనివాస రెసిడెన్సీలో ప్రమాణాలు.. లేబులింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఫ్రిజ్, ఎ.సి, వాషింగ్‌మెషిన్, గీజర్, తదితర వాటిని మన దేశంలో ఎక్కువగా వాడటం వలన విద్యుత్ డిమాండ్ పెరుగుతోందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోవడంతో కరెంటు కోతలు తప్పడం లేదన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ డిప్యూటీ ఈఈ పద్మజ, ప్రోగ్రామ్ ఆర్గనైజర్ సుబ్రమణ్యం, వెంకటరామన్ పాల్గొన్నారు. కావున ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని ఇంధన వినియోగంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్య సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి

● డీపీఓకు ఏఐటీయూసీ వినతి




డీపీఓకు వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కడప (నాగరాజుపేట), జనవరి 23 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పారిశు ధ్య పనులు చేస్తున్న జగనన్న క్లాప్ మిత్రలకు నెలల తరబడి వేతనాలు అందడంలేదని, వెంటనే పెండింగ్ వేతనాలను చె ల్లించాలని డీపీఓకు ఏఐటీయూసీ నాయకులు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి చాంబరులో డీపీఓ ప్రభాకర్‌రెడ్డికి ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కేసీ బాదుల్లా, యూనియన్ నాయకులు ఆనందరావు, కళ్యాణ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచైనా బకాయిలు చెల్లించాలన్నారు. అత్యధిక పంచాయతీల్లో ఆరు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగులో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు.

అంగన్వాడీలు విధుల్లో చేరిక

కడప (నాగరాజుపేట), జనవరి 23 : తమ సమస్యల పరిష్కారానికి 42 రోజులుగా సమ్మె చేపట్టిన అంగన్వాడీలు ఎట్టకేలకు సమ్మె విరమించి మంగళవారం విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అర్బన్ పరిధిలో 262 మంది వర్కర్లు, 254 మంది హెల్పర్లు, రూరల్ పరిధిలో 215 మంది వర్కర్లు, 206 మంది హెల్పర్లు విధుల్లో చేరారు.

టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు



టీడీపీలో చేరిన అక్కల్‌రెడ్డిపల్లె సర్పంచ్ గోపాలమ్మ

పోరుమామిళ్ల, జనవరి 23 : టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సా యంత్రం పోరుమామిళ్ల మండలంలోని అక్కల్‌రెడ్డిపల్లె పంచాయతీలో సర్పంచ్ రాయపాటి గోపాలమ్మతో సహా వంద కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, సీతా వెంకటసుబ్బయ్య, ఇమాంహుసేన్, మల్లికార్జునరెడ్డి, కొండా రామక్రిష్ణరెడ్డి, తిరుమలశెట్టి సుబ్బారావు, జయరాం గౌడ్, రామసుబ్బారావు, మాజీ సర్పంచ్ రాయపాటి బాలయ్య, కల్వకూరి నడిపి వెంకటసుబ్బయ్య, అక్కల్‌రెడ్డిపల్లె, జిల్లెల్ల, వెంకటాపురం కార్యకర్తలు పాల్గొన్నారు.

సంకేపల్లెలో 60 కుటుంబాలు టీడీపీలో చేరిక

కొండాపురం, జనవరి 23:మండలంలోని సంకేపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన గుర్రప్ప ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు మంగళవారం జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వారిని భూపేశ్ టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంభాపురం రమణారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గాదేవి ఆలయంలో రాహుకాల పూజలు



రాహుకాల దీపాలను వెలిగిస్తున్న భక్తులు.. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కడప (కల్చరల్), జనవరి 23: కడప నగరం బిల్టప్ సర్కిల్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహిళలు హాజరై అమ్మవారి సన్నిధిలో నిమ్మకాయలతో కూడిన రాహుకాల దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టాలి

● టీడీపీ కడప ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23 : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, దీన్ని ప్రజలందరూ సమష్టిగా తరిమికొట్టాలని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి, జనసేన జిల్లా కన్వీనరు సుంకర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కడప నగరం 7వ డివిజన్ నెహ్రూనగర్, చిన్నచౌకులో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు అంతులేకుండాపోతోందన్నారు. ఎక్కడ చూసినా దోపిడీలు, దుర్మార్గాలు చేస్తున్నారని వాటిని నిర్బంధించాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాంతి ఉంటుందని అలా గే ప్రజలకు సుపరిపాలన లభిస్తుందన్నారు. అనంతరం కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీను, చినబాబు, శివకొండారెడ్డి, రవి, సుబ్బరాయుడు, రెడ్డయ్య, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి : టీడీపీ

చెన్నూరు, జనవరి 23 :చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ సీనియర్ నేతలు జడా లక్ష్మీనారాయణ, అతికారి విశ్వం అన్నారు. చెన్నూరు కొత్త రోడ్డులో మంగళవారం సాయంత్రం బాబుతో భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన వర్గాలకు వైసీపీ పాలనలో ఏమాత్రం ప్రయోజనంలేదన్నారు. టీడీపీ పాలనలో ఇచ్చిన ఇళ్లు తప్ప ఈ పాలనలో ఇచ్చింది శూన్యమన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు ఆటోబాబు, కొండాల చెన్నయ్య, రాంప్రసాద్, మాజీ జడ్పీటీసీ చిన్నయ్య, క్రిష్ణకాంత్, రమణ పాల్గొన్నారు.

త్యాగరాజ ఆలయానికి బోరు ఏర్పాటు

వేంపల్లె, జనవరి 23: వేంపల్లె ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న త్యాగరాజ ఆలయానికి నూతన బోరు వేశారు. ఎంపీ అవినాష్‌రెడ్డి సహకారంతో మంగళవారం బోరు వేయించినట్లు నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రత్నం తెలిపారు. సర్పంచు ఆర్.శ్రీను బోరు నీటికి పూజ చేశారు.

అంకితభావంతో పనిచేసినపుడే ఉన్నత భవిష్యత్తు

● ఎంపీడీఓ సురేంద్రనాథ్



మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేంద్రనాథ్

లింగాల, జనవరి 23: అంకిత భావంతో పనిచేసినపుడే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీఓ సురేంద్రనాథ్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఇప్పట్ల గ్రామంలో ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల నాలుగో సంవత్సరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఏడు రోజుల పాటు విద్యార్థులు వివిధ కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం అభినం దనీ యమన్నారు. దీని వల్ల మీలో సామాజికస్పృహ పెరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్.బేగ్, ఎంఈఓ నారాయణరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, అధ్యాపకులు నజ్మా, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు, డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయిశ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, కుమారి పావన దీప్తి, ఎన్.వి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించండి



కార్యక్రమంలో పాల్గొన్న ఎంవీఐ, ప్రిన్సిపాల్

పులివెందుల టౌన్, జనవరి 23: రోజురోజుకు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పులివెందుల ఎంవీఐ బి.వి.ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ భద్రత 35వ మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక లయోల డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, స్కౌట్ వలంటీర్లకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వా హనదారులు పాటించాల్సిన నిబంధనలు వివరించారు. ఎన్‌సీసీ, స్కౌట్స్ బాధ్యతగా ఈ నిబంధనలను వాహనచోదకులకు తెలిపి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.

పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ అందిస్తున్న అహ్మద్‌బాషా

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23 :కడప నగరం ఉర్దూ నగర పాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు సీఈడీఎం ఆధ్వర్యంలో మైనార్టీ మంత్రిత్వ శాఖ రూపొందించిన మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరూన్ బజాజ్ సంస్థ ఎండీ అహ్మద్‌బాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రైవేటుగా ఎక్కడా ఉర్దూ మీడియం మెటీరియల్ అందుబాటులో లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పుష్పలత, ఉపాధ్యాయులు ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఇలియాస్‌బాషా, ఖాజాపీర్, సాజిద్, ఆయుబ్, ఖాదర్‌బాషా, ఎఫ్ఎం కరీముల్లాతో పాటు పలువురు తదితరులు పాల్గొన్నారు.

నేడు పర్యాటకం పుస్తకావిష్కరణ

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23 : పర్యాటకం ఆనందమయ జీవితానికి ఆలంబన పేరుతో యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డు రిటైర్డ్ జాయింట్ సెక్రటరీ కవితా విద్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు, రచయిత అలపర్తి పిచ్చయ్య చౌదరి రచించిన పుస్తకాన్ని ఈ నెల 24న ఆవిష్కరిస్తున్నట్లు రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన్‌రాజు తెలిపారు. ఇంటాక్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్‌సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌కే ఆర్అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వైవీయూ వైస్ చాన్సలర్ చింతా సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.

టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు

పోరుమామిళ్ల, జనవరి 23 : టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పోరుమామిళ్ల మండలంలోని అక్కల్‌రెడ్డిపల్లె పంచాయతీలో సర్పంచ్ రాయపాటి గోపాలమ్మతో సహా వంద కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

రాయలసీమ సాహితీ దిగ్గజాలు వావిలికొలను, రాళ్లపల్లి

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23 : ఆధునిక కాలంలో సాహిత్య సేవ కోసం జీవితాంతం కృషి చేసి ధన్యులైన రాయలసీమ సాహితీ దిగ్గజాలు వావిలికొలను సుబ్బారావు , రాళ్లపల్లి అనంత క్రిష్ణశర్మ అని సీపీ బ్రౌన్ బాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ప్రొఫెసరు రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ప్రసిద్ధ సాహితీవేత్తలు వావిలికొలను సుబ్బారావు 161వ జయంతిని రాళ్లపల్లి అనంత క్రిష్ణశర్మ 131వ జయంత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది పాఠకులు ముందుగా సుబ్బారావు, రాళ్లపల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు.

ఆస్పత్రి విచారణ బృందం అడ్డగింత



ఆసుపత్రిలో విచారణ బృందం

జమ్మలమడుగు, జనవరి 23: జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాల ప్రధాన గేటు వద్ద మంగళవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో గొడవ వాతావరణం చోటు చేసుకుంది. క్యాంబెల్ వైద్యశాల డాక్టర్ అగస్టిన్ రాజుపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్ నియమించిన దర్యాప్తు కమిటీ, పాస్టర్లు ఆకస్మికంగా క్యాంబెల్ వైద్యశాలకు తనిఖీకి వచ్చారు. ఆస్పత్రిలో జరుగుతున్న అవకతవకలు, అందులో బయటి వ్యక్తులు పని చేస్తున్నారని సూపరింటెండెంట్ డయాసిస్ వారిని ఎదిరిస్తూ వ్యతిరేకిస్తున్నారని అక్కడ పలు ఆరోపణలు చేసుకున్నారు. తదితర అక్రమాలకు సంబంధించి నిజాలను తెలుసుకొనుటకు రాయలసీమ డయాసిస్ సెంట్రల్ కమిటీ అధికారులు దర్యాప్తు కమిటీని నియమించారు. ఆసుపత్రిలో మధ్యాహ్నం 1.40 గంటల వరకు చర్చలు జరిగాయి. ఈ సమస్యకు సంబంధించి ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజుకు 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా సమస్యలు ఏమీ లేవని, తనపై వ్యక్తిగతంగా కొందరు ఆరోపణలు చేయడంతో దర్యాప్తు బృందం వచ్చి విచారణ చేసి సమస్యలు లేవని వెళ్లారన్నారు.

అగస్త్యేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి23: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి హుండీ ఆదాయం లెక్కించారు. మూడు నెలలకు గాను రూ.3,29,700, గోశాలకు రూ.20,559లను కానుకలుగా సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఏసీ శంకరబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు

మైదుకూరు, జనవరి 23 : ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా లో భాగంగా బుధవారం మైదుకూరులోని మేధా డిఫెన్స్ అకాడమీలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి, మున్సిపల్ కమిషనరు రంగస్వామి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడా ప్రియులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ: నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ పోటీలో క్రీడా పరికరాలను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

బి.కోడూరు, జనవరి 23 : రాష్ట్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను యాజమాన్యం ఇంత వరకు పరిష్కరించకపోవడంతో మంగళవారం గురుకుల సిబ్బంది దశల వారీగా ఆందోళనకు దిగింది. స్థానిక సగిలేరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర నాయకులు భాస్కర్‌రావు, సుబ్బయ్య, అలాగే జిల్లా నాయకులు క్రిష్ణానాయక్‌ఆధ్వర్యంలో గురుకుల బోధన,బోధనేతర సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు.26వతేదీ వరకు పాఠశాల స్థాయి, 27న కలెక్టరేట్ ముట్టడి జరుగుతుందన్నారు.

షర్మిలాను విమర్శించడం తగదు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి23: చంద్రబాబు, రాహుల్‌గాంధీ చేతిలో కాంగ్రెస్‌పార్టీరాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా కీలుబొమ్మ అని ఎమ్మెల్యే రాచమల్లు విమర్శించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ పీఎండీ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ షర్మిళ కాంగ్రెస్‌లో చేరడం జీర్ణించుకోలేకే వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మరోసారి ఆమెను విమర్శిస్తే సహించమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జిలానీ బాష, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాలోకేశ్ పుట్టిన రోజు వేడుకలు







ప్రొద్దుటూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు సీఎం సురేశ్‌నాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్‌రెడ్డి, కొండాపురంలో జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి తదితరులు

ప్రొద్దుటూరు, జనవరి 23 : రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు దూకుడుకు యువగళం పాదయాత్రతో అడ్డుకట్టవేసిన ఘనత నారాలోకేశ్‌దేనని టీడీపీ నాయకుడు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాతబస్టాండులోని అన్నా క్యాంటీన్ ఆవరణలో లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అన్నా క్యాంటీన్‌లో భోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో టీడీపీతెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో..: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎంఆర్‌కాలనీలోని ఆయన స్వగృహంలో నారాలోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనాయర్‌నాయకుడు ఈవీ సుధాకర్‌రెడ్డి , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వైఎస్ జబీవుల్లా, మండల అధ్యక్షుడు బోడెల బాబుల్‌రెడ్డి, బండి భాస్కర్‌రెడ్డి, ఆవుల దస్తగిరి , బోగాల లక్ష్మీనారాయణమ్మ, శ్రీదేవి, పల్లాలక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

వరదరాజులరెడ్డి కార్యాలయంలో..: మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గురివిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపురం..: మండలంలోని కొండాపురం,దత్తాపురం టీడీపీ కార్యాలయాలలో నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలను జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేశ్ కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, గండ్లూరు నాగేశ్వరరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,అరుణ్‌కుమార్ రెడ్డి, ప్రత్యూష, కొండారెడ్డి, బాలనాగిరెడ్డి,వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు..: నారా లోకేశ్ జన్మదిన వేడుకలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షుడు, వివిధ విభాగాల నాయకులు కార్యాలయానికి చేరుకొని వారి సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండలాధ్యక్షుడు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఐఎల్ చిన్న, నల్లగట్ల బూసిరెడ్డి, చంద్ర, పొన్నతోట శ్రీను, మల్లికార్జున, అంబవరం రామయ్య, చక్రపాణిరెడ్డి, బీర్రు సంతోష్, రాజారెడ్డి పాల్గొన్నారు.







మైదుకూరులో పుట్టా సుధాకర్‌యాదవ్, జమ్మలమడుగులో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, శివనాథరెడ్డి,ప్రొద్దుటూరులో వరదరాజులరెడ్డి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య తదితరులు

'ఎమ్మెల్యే రాచమల్లు ఒత్తిడితోనే మాపై అక్రమ కేసులు'

ప్రొద్దుటూరు , జనవరి 23 : బాకీవున్న వారిని అడగడానికి వెళ్లిన తమపై కిడ్నాప్ హత్యాయత్నం కేసులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఒత్తిళ్లతోనే పోలీసులు పెట్టారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి తెలిపారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాపై తప్పుడు కేసులు పెడితే జడ్జీలే మమ్మల్ని కాపాడారన్నారు. రిమాండుకు తీసుకోకుండా 41 నోటీసులు ఇచ్చి పంపమని ఆదేశించారన్నారు. వైసీపీ నాయకులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, ద్వార్ల గురునాథ్‌రెడ్డి 307 కేసులు ముద్దాయిలయి వుంటే వారు పట్టణంలో యథేచ్చగా తిరుగుతూ వుంటే వారిని ఎందుకు పోలీసులు అరెస్టు చేయడంలేదన్నారు. నందం సుబ్బయ్యను చంపినట్టు చంపుతామని అధికార పార్టీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌ను బెదిరించిన వారిని ఎందుకు ఇంతవరకు పోలీసులు పట్టుకోలేదన్నారు. బీసీ మహిళా ఎస్ఐ షైమావతిపై ఇసుక మాఫియా దాడిచేస్తే ఎందుకు కేసు కట్టి వారిని పోలీసులు పట్టుకోలేదన్నారు. ఎమ్మెల్యే స్వయంగా ఎస్ఈబీ పోలీసు స్టేషన్లోకి వెళ్ళి దౌర్జన్యంచేసి వారిని, ఎస్పీని దూషించినా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పై కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. పోలీసులు ఇప్పటికైనా ఏకపక్ష ధోరణిలో ఎమ్మెల్యేకు తొత్తుగా వ్యవహరించకుండా హుందాగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, పొట్టిపాటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా

టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు



టీడీపీలో చేరిన అక్కుల్‌రెడ్డిపల్లె సర్పంచ్ గోపాలమ్మ

పోరుమామిళ్ల, జనవరి 23 : టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితీష్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పోరుమామిళ్ల మండలంలోని అక్కుల్‌రెడ్డిపల్లె పంచాయతీలో సర్పంచ్ రాయపాటి గోపాలమ్మతో సహా వంద కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, సీతా వెంకటసుబ్బయ్య, ఇమాంహుసేన్, మల్లికార్జునరెడ్డి, కొండా రామక్రిష్ణారెడ్డి, తిరుమలశెట్టి సుబ్బారావు, జయరాం గౌడ్, రామసుబ్బారావు, మాజీ సర్పంచ్ రాయపాటి బాలయ్య, కల్వకూరి నడిపి వెంకటసుబ్బయ్య, అక్కుల్‌రెడ్డిపల్లె, జిల్లెల్ల, వెంకటాపురం కార్యకర్తలు పాల్గొన్నారు.

సంకేపల్లెలో 60 కుటుంబాలు టీడీపీలో చేరిక

కొండాపురం, జనవరి 23:మండలంలోని సంకేపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన గురప్ప ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు మంగళవారం జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వారిని భూపేశ్ టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంభాపురం రమణారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



కార్యకర్తల సమావేశంలో రితీష్‌రెడ్డి

అట్లూరు, జనవరి 23 : మండలంలోని టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నదని ప్రతిరోజూ జనంలో మమేకమై టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు ఎంతో కృషి చేయాలన్నారు. బూత్‌ల వారీగా మెజార్టీ ఓట్లు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ అధ్యక్షుడు అమర్‌నాధరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జయక్రిష్ణారెడ్డి, పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ఎస్.గంగిరెడ్డి, గురు ప్రసాద్, గోపాల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పి.రాధాక్రిష్ణరెడ్డి, చిలిపి క్రిష్ణారెడ్డి , పెద్దరామసుబ్బారెడ్డి, చిన్న రామసుబ్బారెడ్డి, టి.గంగిరెడ్డి, నరసింహారెడ్డి, నరసారెడ్డి, ఆర్.చంద్రశేఖరరెడ్డి, నరసింహారెడ్డి, మస్తానయ్య, రిషికేశవ, అయ్యవారయ్య, సంజీవ్, పి.సుబ్బారెడ్డి, గంగాగిరిరాజు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ డిమాండ్‌లపై జీఓ జారీచేయాలి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి23: అంగన్‌వాడీ సమస్యలపై ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్‌లపై జీఓలు జారీచేయాలని ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాళ్లు విజయచంద్రిక, శివనారాయణమ్మ తెలిపారు. మంగళవారం ఏఐటియూసీ కార్యాలయంలో మాట్లాడుతూ సమ్మెకాలంలో వేతనం చెల్లించాలని, జీతాలు ఎంతపెంచుతారో స్పష్టం చేయాలన్నారు. సమావేశంలో హరి, గౌసియా, గంగ, సుహాసిని పాల్గొన్నారు.

సమ్మె విరమించిన అంగన్వాడీలు

జమ్మలమడుగు, జనవరి 28: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మె మంగళ వారం రోజు ముగిసింది. ఈ సందర్భంగా జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, కుళాయమ్మ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడీల చర్చలు సఫలం అయ్యాయని చెప్పడంతో సమ్మె విరమింపజేసినట్లు వారు అంగన్వాడీలకు తెలియజేశారు. విధుల్లో చేరేందుకు ఐసీడీఎస్ కార్యాలయంలో వివరణ ఇచ్చుకున్నట్లు తెలిపారు.

చర్చికి పుట్టా విరాళం రూ.లక్ష

ఖాజీపేట, జనవరి 23: మండల పరిధిలోని పత్తూరు హరిజనవాడకు చెందిన చర్చికి మైదుకూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మీరెడ్డి చర్చి మెంబర్లకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చినాయుడు, పుల్లయ్యనాయుడు, క్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి ఎస్ఐ



ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

ఖాజీపేట, జనవరి 23: మండల ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి అని కేసీకెనాల్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఎస్ఐ బదిలీపై వెళ్లడంపై మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో టీడీపీ నాయకులతో కలిసి శాలువా కప్పి మిఠాయిలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తూరు రఘురామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, రెడ్యం నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం: భూపేశ్

కొండాపురం, జనవరి 23: బీసీల అభ్యున్నతే టీడీపీ ధ్యేయమని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి తెలిపారు.మండలస్థాయిలో జయహో బీసీ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. రానున్న ఎన్నికలలో బీసీలంతా ఏకమై టీడీపీని గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ నేతలతో ఆయన క్షేత్రస్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంభాపురం రమణారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు విష్ణుప్రసాద్, జమ్మలమడుగు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహా ఆచారి, మాజీ సర్పంచ్‌లు లక్షుమయ్య,పెద్దిరాజు , టీడీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మహిళాభివృద్ధి

ఖాజీపేట, జనవరి 23: మహిళలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం పత్తూరు పంచాయతీలోని నాగపట్నంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటసుబ్బయ్య, రామసుబ్బయ్య, నరసయ్య, బ్రహ్మనాయుడు, రమణ, నరసింహులు, రంగయ్య, పొట్టి ఓబులు, మండల నాయకులు పిచ్చినాయుడు, జెండాల మాబాష, వెంకటేష్, జానకీరాం, పండిట మల్హోత్రా, హబీబ్, రామానాయుడు, సుబ్బయ్య, పుల్లయ్యనాయుడు, క్రిష్ణారెడ్డి, హరినాథరెడ్డి, రాము, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్లలో బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న ప్రచారం నిర్వహించారు. మంగళవారం పోరుమామిళ్లలోని బెస్తవీధి, స్టార్ హైస్కూలు ఏరియా ప్రాంతాల్లో టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.టీడీపీ నాయకులు ఎస్ఎం బాషా, సీతా వెంకటసుబ్బయ్య, రామసుబ్బారావు, ఇమాంహుసేన్, షరీఫ్, సంచర్ల మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, అన్వర్, రంతుల్లా పాల్గొన్నారు.

కాశినాయన..: వచ్చేఎన్నికల్లో ప్రజలు టీడీపీకి అండగా నిలబడి ఆదరించాలని బద్వేల్ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జరోశన్న, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పాపిరెడ్డిపల్లె, చెన్నవరంలో గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి,ఓ.రోహిత్‌రెడ్డి, పాపిరెడ్డిపల్లె శ్రీనివాసులరెడ్డి,భాస్కర్‌రెడ్డి,మాబు,వెంకటరెడ్డి,పోలిరెడ్డి పాల్గొన్నా రు.

బి.కోడూరు..: మండల పరిధిలోని ప్రభలవీడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఆ పార్టీ నాయకుడు గోడి రమణారెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కత్తెరపల్లి రామసుబ్బారెడ్డి, శేషారెడ్డి, సిద్దారెడ్డి, పద్మనాభరెడ్డి,పరిటాల వెంకటసుబ్బయ్యపాల్గొన్నారు.

ప్రొద్దుటూరు..: తెలుగు దేశం పార్టీతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు వుంటుందని టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 34 వార్డు ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, వార్డు ఇన్‌చార్జులు ఇట్టే సునీల్ కుమార్, రాఘవ ఇస్మాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.







పోరుమామిళ్ల, బీకోడూరు, ప్రొద్దుటూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు